నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం | 14 ఆగస్టు 2024 | పేజీలు 8

## రెవెన్యూ సదస్సులకు మండల ప్రత్యేకాధికారుల నియామకం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఈనెల 16వ తేదీ నుండి జరగనున్న రెవెన్యూ సదస్సులకు మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈనెల 16వ తేదీ నుండి సెప్టెంబరు 30వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జిల్లా కలెక్టర్ జిల్లా, డివిజన్‌స్థాయి అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించారు. ఈ మేరకు గ్రామాల్లో సదస్సుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించడంతో పాటు రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని ప్రత్యేకాధికారులను కలెక్టరు ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల రిపోర్టును ప్రతిరోజూ జిల్లా కలెక్టరేట్‌కు, సీసీఎల్ఏకు పంపాలని సూచించారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు

**హాజరుకానున్న మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ**
**జిల్లా కలెక్టర్ ఆనంద్ వెల్లడి**



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నెల్లూరు పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆగస్టు 15వ తేదీ ఉదయం 9 గంటలకు జాతీయ జెండా ఎగరవేసి వందన స్వీకరణ చేస్తారని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ తెలిపారు. అనంతరం మంత్రి సందేశం, ప్రజాప్రతినిధులు, సమరయోధులు, వివిధ రంగాలలో సేవలందించిన ప్రముఖుల పరిచయ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ప్రచార శకటాల ప్రదర్శన, 10 గంటలకు విద్యార్థినీ, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, 11 గంటలకు విశిష్ట సేవలందించిన అధికారులు, ఉద్యోగులు, సేవాసంస్థలకు ప్రశంసాపత్రాలు ప్రదానం చేస్తారాన్నారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శిస్తారని కలెక్టర్ తెలిపారు. పోలీసుపరేడు మైదానంలో జరిగే పతాకావిష్కరణ కార్యక్రమానికి ప్రభుత్వ ఉద్యోగులు హాజరుకావాలని కలెక్టర్ కోరారు. అలాగే ఉదయం 7.30 గంటలకు కలెక్టరు కార్యాలయంలో జరిగే పతాకావిష్కరణ కార్యక్రమానికి కలెక్టర్ కార్యాలయ, కలెక్టరేట్‌లోని కాంపౌండ్ కార్యాలయ అధికారులు, సిబ్బంది హాజరు కావాలని తెలిపారు.

## ప్రాజెక్ట్ ఆప్రాన్ పనులు ప్రారంభం

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల ప్రాజెక్టు వద్ద ఆఫ్రాన్ పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.జలాశయ రేడియల్ గేట్ల ముంగిట ఉన్న ప్రాంతంలో కాంక్రీట్ పనులు చేపట్టారు. దెబ్బతిని ఉన్న ప్రాంతంలో రాళ్లను వ్యర్థాలను తొలగిస్తూ పనులు చేపడుతున్నారు. ప్రస్తుతం ఇసుక కొరత ఉండడంతో బయట నుండి మిక్సింగ్ చేసుకొని భారీ యంత్రాల సహాయంతో పనులను చేపట్టారు. రాష్ట్ర మంత్రులు జలాశయాన్ని సందర్శించిన తరువాత నెల రోజులకు ఎట్టకేలకు పనులను చేపట్టడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి అయ్యేలా అధికారులు దృష్టి సారించారు. అయితే పనుల నిర్వహణపై, నాణ్యతపై పర్యవేక్షణ.. పరిశీలన సాగించాల్సిన అధికారులు ఆఫ్రాన్ ప్రాంతంలో కనిపించకపోవడం గమనార్హం.



ప్రాజెక్టు అఫ్రాన్ పనులు చేపడుతున్న దృశ్యం

# రాష్ట్ర భవిష్యత్ యువతే..

- మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిన నేపథ్యంలో ఉపాధ్యాయుల కొరత ఉండదు
- విలువలతో కూడిన విద్యాబోధన చేయండి
- ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :**

రాష్ట్ర భవిష్యత్తును దిశా నిర్దేశం చేసే శక్తి యువతకు ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. విడవలూరు మండల కేంద్రంలోని పీఆర్ఆర్ అండ్ వీఎస్ కళాశాలలో ఇంటర్మీడియేట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,



నోట్ పుస్తకాలను మంగళవారం అందజేశారు. ముందుగా కళాశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి విద్యార్థులు, అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే, కళాశాల వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, వెంకటసుబ్బమ్మ విగ్రహాలను పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిన నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండదన్నారు. విద్యార్థులకు క్రమ శిక్షణ చాలా అవసరమని, నైతిక విలువలతో కూడిన విద్యాబోధన చేయాలని అధ్యాపకులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని మీరంతా కృషి, పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో విద్యారంగానికి పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాలకు సంబంధించి ఏ అవసరమొచ్చినా తనను సంప్రదించాలని కోరారు. కష్టపడి చదివి మీ గురువులకు, కళాశాలకు, తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి మధుబాబు, ఎంఈఓ నాగాపద్మ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సుజాత, డాక్టర్ ఈశ్వర్, టీడీపీ ముఖ్య నాయకులు చెముకుల కృష్ణ చైతన్య, మండలాధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, చలంచర్ల కామేశ్వరమ్మ, అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీ రెడ్డి, ఆవుల వాసు, జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### హైస్కూల్‌లో..

విడవలూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన విద్యాకిట్ల పంపిణీ కార్యక్రమంలో


-మిగతా 2లో

**నారాయణ మెడికల్ కాలేజీలో..**

# విద్యార్థి ప్రదీప్ ఆత్మహత్య

- ఐదో అంతస్తు నుండి పడిన విద్యార్థి
- తోటి విద్యార్థుల వేధింపులే కారణమంటూ.. కుటుంబ సభ్యుల ఆవేదన
- నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు, కేసు నమోదు





**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరులోని నారాయణ మెడికల్ కాలేజీలో బీడీఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న ప్రదీప్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన నెల్లూరులో మంగళవారం సంచలనం రేకెత్తించింది. తోటి విద్యార్థుల వేధింపుల కారణంతో తన తమ్ముడు మెడికల్ కాలేజ్ ఐదవ అంతస్తు నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని అన్న అఖిల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా ఎంబీబీఎస్ చదివే రాహుల్ అనే విద్యార్థి, అతని స్నేహితులతో కలిసి లైంగికంగా వేధించడంతోనే తన తమ్ముడు ప్రదీప్ ఆత్మహత్య చేసుకున్నాడంటూ అఖిల్ మీడియా ముందు బోరున విలపించాడు. తనకు రాహుల్ చేస్తున్న వేధింపులపై నా తమ్ముడు ప్రదీప్ మెసేజ్ కూడా చేశాడని ఆవేదన వ్యక్తం చేశాడు. రెండు రోజుల్లో

-మిగతా 2లో

# దోబీ ఘాట్‌లు లేక రజకుల ఇక్కట్లు


శిథిలమైన దోబీఘాట్ మోటర్ షెడ్ దృశ్యం


శిథిలమైన దోబీ ఘాట్..

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణానికి సంబంధించి దోభీఘాట్‌లు లేనందున రజకులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. ఈ సంవత్సరం తప్ప గత ఐదారేళ్ళుగా వర్షాలు కురవక చెరువులో నీరు లేక వాగులు, వంకలు కూడా ఎండిపోవడం తో వారి అవస్థలు వర్ణనాతీతంగా ఉంటుండేవి. దూరంగా ఉన్న బగ్గేరు ఎంతో ప్రయాసతో వెళ్ళి అక్కడ మడుగుల్లో కొద్దిపాటి నీరుండడంతో పట్ట ణంలోని రజకులంతా వెళ్ళి అక్కడ ఉతకడం ఇబ్బందిగా ఉండేది. కొందరైతే ఇళ్ళలోనే ఇబ్బం దిపడుతూ దుస్తులు ఉతుక్కునేవారు. ఈ దఫా పుష్కలంగా వర్షాలు కురిసినా చెరువులో దుస్తులు ఉతుక్కోవడం అసౌకర్యంగా, కొంత ఆందోళనకరంగా ఉంటుం దని, దోబీ ఘాట్లు ఉంటే తమ అవస్థలు తొలుగు తాయని పదే పదే అధికారులు, నాయకుల వద్ద మొరపెట్టుకుంటున్నా.. ఫలితం లేకపోయిందని రజకులు పేర్కొంటున్నారు. 16 సంవత్సరాల క్రితం చెరువు వద్ద ఒక దోబీ ఘాట్ నిర్మించగా కొంతకాలానికి శిధిలమైందని, షెడ్, ఘాట్ ఫ్లాట్‌ఫారంలు శిధిమయ్యాయని, మోటర్ ఏమైందో తెలియదని, తాము దుస్తులు ఉతికి ఆర బెట్టేందుకు గతంలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఆర్అండ్‌బి అతిధిగృహం నిర్మించారని రజకులు చెబుతున్నారు. తాము దోబీఘాట్‌లు నిర్మించాలని కోరినపుడు సొసైటీల ద్వారా నిర్మిం చాల్సి ఉందని, ఆ ప్రకారం అందరూ సంఘాలుగా ఏర్పడాలని చెబుతుండేవారని, అలా చేసినా దోబీ ఘాట్‌లు మంజూరు కాలేదని, దశాబ్ధకాలంగా తాము కోరుతూనే ఉన్నామన్నారు.

ఆత్మకూరు పట్టణం విస్తరించడం, మున్సిపాలిటీగా, రెవెన్యూ డివిజన్‌గా మారడంతో తాము ఎక్కడబడితే అక్కడ ఉతికే పరిస్థితి లేదంటున్నారు. తాము దుస్తులు ఉతికేందుకు చెరువు సమీపంలో రెండు దోబీ ఘాట్‌లు నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# స్వేచ్ఛగా తల దాచుకోవడానికి పరిష్కారం చూపించండి

### గచ్చు కాలువ నిరుపేద కుటుంబాల విన్నపం



**నెల్లూరు బార్కస్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పొగతోట గచ్చు కాలువ కాశీకాయల అగ్రహారం నందు నివాసముంటున్న 42 నిరుపేద కుటుంబాలకు చెందిన వారు తమ నివాసం ఉంటున్న ఇళ్లను నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధి కారులు అన్యాయంగా బెదిరిస్తున్నారని, ఉన్నతాధికారులు ఆదుకోవాలని మంగ ళవారం నెల్లూరు ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. తమ అపూర్వితల కాలం దాదాపు 80 ఏళ్ల నుంచి గచ్చు కాలువ ప్రాంతంలో సర్వేనెంబర్ 261, 262 లేఅవుటు ప్రభు త్వం తమకు నివాస ధ్రువపత్రం కూడా మంజూరు చేసి ఉన్నారని, అందు లో నివాసం ఉంటున్నామని తెలిపారు. తాము ప్రతి సంవత్సరం ఇంటి పన్ను, కొళాయి పన్ను, విద్యుత్ బిల్లులు సక్రమంగా చెల్లిస్తున్నామన్నారు. ప్రస్తుతం నెల్లూరు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు మేము కాలువ పక్కన నివాసం ఉంటున్నామని మా ఇళ్లను తొలగించాలని అన్యాయం గా బెదిరించ డమే కాకుండా అనేక విధాలుగా మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు మరెక్కడా ఇల్లు గాని, సొంత స్థలాలుగాని లేవని ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి తాము తలదాచుకోవడానికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కార్యక్రమంలో సందెపూడి వెంకటరమణయ్య, గచ్చు కాలువ కాశీకాయల అగ్రహారం నివేశీయులు పాల్గొన్నారు.

# 142 మిలియన్ కిలోల పొగాకుకు అనుమతి

### 28 నుండి బ్యారన్ రిజిస్ట్రేషన్లు - పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్





**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని పొగాకు వేలం కేంద్రాల్లో 142 మిలియన్ కిలోల పొగకుండా పండిం చేందుకు బోర్డు అనుమతి ఇచ్చిందని పొగాకు బోర్డు చైర్మన్ సిహెచ్ యశ్వంత్ కుమార్ అన్నారు. ఆయన మంగళవారం జిల్లాలోని మర్రిపాడు మండలం డీసీపల్లి పొగాకు బోర్డు వేలం కేంద్రం ను సందర్శించి పొగాకు వేలం ప్రక్రియను పరిశీ లించారు. అనంతరం పొగాకు రైతులతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024 పంట కాలానికి గాను పొగాకు బోర్డ్ ఆంధ్రప్రదేశ్‌కు 142 మిలియన్ కిలోలు పొగాకు పండించటానికి అనుమతించింద న్నారు. రైతులు దాదాపు 200 మిలియన్ కిలోలు పైగా పొగాకు పండించడం జరిగిందన్నారు. అనుమతిం చిన పొగాకుపైన పండించిన పొగాకు కూడా ఎటువంటి అపరాధ రుసుం లేకుండా అమ్ముకునేందుకు పొగాకు బోర్డు అనుమతించిం దన్నారు. వచ్చే పంట కాలానికి (2024-25) ఆంధ్రప్రదే శ్‌లో 167 మిలియన్ కిలోలు పొగాకు పండించడానికి అనుమతించడం జరిగిందన్నారు. తేలిక నెలల(ఎస్ఎల్ఎస్)కు బ్యారన్ 4275 కిలోలు పొగాకు పండించడానికి అనుమతించిం దని, బార్న్ రిజిస్ట్రేషన్ ఈనెల 28 నుండి ప్రారం భమవుతాయని తెలియజేశారు.

ప్రపంచంలో ప్రతి దేశంలో పొగాకు అదికంకంగా పడించడం వలన వచ్చే పంట కాలంలో పొగాకు డిమాండ్ ఎంత వరకు ఉంటుందో చెప్పలేమని, గత మూడు సంవత్సరాల పొగాకు ధరలను చూసి అధిక పొగా కును పండిం చవద్దని, పొగాకు బోర్డ్ అనుమతి మేరకు పొగాకును పండించవలెనని, ఉత్తమ యాజమాన్య పద్ధతుల ద్వారా మంచి నాణ్యమైన పొగాకును మాత్రమే పండించాలని తెలియజే శారు. రాబోయే పంట కాలానికి ఉత్పత్తి నియంత్ర అవసరం గురించి తెలియజేశారు.

అలాగే బ్యారన్ లు, పొలాలు కౌలుకు అధిక ధరలకు తీసుకోవడం వలన తీవ్రంగా నష్టపోతారని తెలియజేశారు. పొగాకు బోర్డు పొగాకు రైతుల సంక్షేమానికి కావ లసిన అన్ని చర్యలను తీసుకుంటుందని తెలియ జేశారు. కార్యక్రమంలో పొగాకు వేలం నిర్వహణ అధికారి జీ.రాజశేఖర్, రైతు సంఘ నాయకులు జీ.నరసప నాయుడు, ఏ.జనార్ధన్ నాయుడు, పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### నారాయణ మెడికల్ కాలేజీలో..

# విద్యార్థి ప్రదీప్ ఆత్మహత్య



(మొదటి పేజీ తరువాయి)

రెండు రోజుల్లో (ఆగస్టు 15) ఇంటికి వస్తానని చెప్పాడని.. కానీ ఇలా మృతి చెందాడంటూ అఖిల్ కన్నీటిపర్యంతమయ్యాడు. సమాచారం అందుకున్న రూరల్ సీఐ మారుతీ కృష్ణ ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం విద్యార్థి మృతదేహాన్ని జీజీహెచ్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నెల్లూరు రూరల్ పోలీసులు తెలిపారు.

### సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి : విద్యార్థి నేత డిమాండ్

బీడీఎస్ విద్యార్థి ప్రదీప్ మృతిపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని ఏపీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్య సాయి డిమాండ్ చేశారు. నారాయణ మెడికల్ కళాశాలలో బీడీఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న ప్రదీప్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని, దీనిపై పలు అనుమానాలు ఉన్నాయని, మృతికి గల కారణా లు తెలియాలంటే సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలన్నారు. గత సంవత్సరం నుంచి మా సీనియర్ విద్యార్థులు నన్ను మానసిక శోభకు గురిచేస్తూ.. లైంగిక దాడికి దిగుతున్నారని అనేకసార్లు విద్యార్థి అన్నకు చెప్పడం జరిగిందని తెలిసిందన్నారు. మృతికి గల కారణాలను గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# రాష్ట్ర భవిష్యత్ యువతే..

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులతో ఉన్న బ్యాగులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పిల్లల చదవుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో ఏ అవసరం వచ్చినా ఎమ్మె ల్యేగా తాను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అందుబాటులో ఉంటామ న్నారు. ఈ సందర్భంగా విడవలూరు హైస్కూల్‌లో క్రీడా ప్రాంగణం అభివృద్ధి చేయాలని విద్యార్థులు ఎమ్మెల్యేను కోరగా.. విద్యార్థుల విన్న పంపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సానుకూలంగా స్పందించారు. వీలైనంత త్వరగా హైస్కూలులో క్రీడా ప్రాంగణం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ హెడ్‌మాస్టర్ ఎం.రమేష్, అధ్యాపకులు శ్రీనివాస రావు, ఇతర ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏకాగ్రత, జ్ఞానం, నైతికతలే విజయ సోపానాలు



**నెల్లూరు విద్య, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు తమలోని శక్తిసామర్థ్యాలను తెలుసు కొని విజయం సాధించ డానికి అన్ని మార్గాలను అన్వేషించాలని ఇంటర్నే షనల్ మార్కెటింగ్ కార్పొరేషన్ అధ్యక్షులు వై. శ్రీనివాస్ పేర్కొన్నారు. నెల్లూరు డీకే బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం కెరీర్ గైడెన్స్‌పై కళాశాలలో జాతీయ సేవా పథకం విభాగాలు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన.. ఏకాగ్రత, జ్ఞానం, నైతికతలే మన విజయానికి సోపానాలని విద్యార్థినులకు ఉద్బోధించారు. స్త్రీ వల్లనే మంచి కుటుంబం, తద్వారా మంచి సమాజం ఏర్పడుతుందని, స్త్రీ శక్తి సామర్థ్యాల మీదనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని రిటైర్డ్ కామర్స్ లెక్చరర్ కె.కుసుమ కుమారి పేర్కొన్నారు. విద్యార్థులు ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకొని, అప్రమత్తంగా ఉండాలని కెరీర్ గైడెన్స్ ప్రమోటర్ మల్లికార్జున తెలియజేశారు.

కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఇంటర్ బోర్డు ప్రాంతీ య పర్యవేక్షణ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కరుణకుమారి, ప్రసన్న, భారతి, కామర్స్ లెక్చరర్ పెంచల నరసింహం, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఏకాగ్రత, జ్ఞానం, నైతికతలే విజయ సోపానాలు




**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** విద్యార్థులు తమలోని శక్తిసామర్థ్యాలను తెలుసుకొని, విజయం సాధించడానికి అన్ని మార్గాలను అన్వేషించాలని ఇంటర్నేషనల్ మార్కెటింగ్ కార్పొరేషన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్ పేర్కొన్నారు. నెల్లూరు డీ.కె.బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం కెరీర్ గైడెన్స్ పై కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగాలు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఏకాగ్రత, జ్ఞానం, నైతికతలే మన విజయానికి సోపానాలని విద్యార్థినులకు ఉద్బోధించారు. స్త్రీ వల్లనే మంచి కుటుంబం, తద్వారామంచి సమాజం ఏర్పడుతుందని, స్త్రీ శక్తి సామర్థ్యాల మీదనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని రిటైర్డ్ కామర్స్ లెక్చరర్ కె.కుసుమకుమారి పేర్కొన్నారు. విద్యార్థులు ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకొని, అప్రమత్తంగా ఉండాలని కెరీర్ గైడెన్స్ ప్రమోటర్ మల్లికార్జున తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (ఆర్ఐఓ) డాక్టర్ ఏ.శ్రీనివాసులు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కరుణకుమారి బి.ప్రసన్న, టి.భారతి, కామర్స్ లెక్చరర్ పెంచల నరసింహం, విద్యార్థినులు పాల్గొన్నారు.

# 15 శాతం నిధులు తప్పనిసరిగా వినియోగించాలి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి 15 సూత్రాల కార్యక్రమం అమలులో మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కోసం 15శాతం నిధులు తప్పనిసరిగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అన్నారు. ప్రధానమంత్రి 15 సంవత్సరాల అమలు కార్యక్రమం పై త్రైమాసిక సమావేశం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో శంకరన్ హాల్లో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ పథకం అమలు చేస్తున్న 25 శాఖలలో అధికారులు లక్ష్యాలను నిర్ధారించుకుని ప్రతి పథకంలో 15శాతం మైనారిటీల అభివృద్ధి, సంక్షేమాన్ని కేటాయించి ఖర్చు చేయాలన్నారు. ఈ పథకం అమలులో వెనుకబడిన శాఖల అధికారులు మూడు నెలల్లో జరిగే సమావేశం నాటికి ప్రగతి సాధించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎం.శ్రీనివాసరావు, సమగ్ర శిక్ష ఏపీ డి.ఉషారాణి, ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, మెప్మా పీడీ రవీంద్ర, ఇంకా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహ స్వామిని, అమ్మవారిని దర్శించుకున్న ప్రొఫెసర్ రాజేశ్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలం నరసింహ కొండలో వెలసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహ స్వామి వారిని అమ్మవారిని ప్రొఫెసర్ రాజేశ్ శర్మ (మినిస్ట్రి ఆఫ్ ఎంఎస్ఎంఈ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) అతని బృందం మంగళవారం దర్శించుకున్నారు. మొదటగా ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం విశేష పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు ఆలయ చరిత్రను వివరించి స్వామి వారి చిత్రపటం అందచేశారు. పై కార్యక్రమంలో అర్చక సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరంగనాయకుల దేవస్థానంలో అంకురార్పణ



**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని రంగ నాయకుల పేటలో వెలిసియున్నశ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానము నందు మంగళవారం నుండి 19.08.2024 వరకు పవిత్రోత్సవములు జరుగును అందులో భాగంగా మంగళవారం అంకురార్పణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జే.శ్రీనివాస రావు, జిల్లా దేవాదాయ అధికారి, దేవాదాయ ధర్మాదాయ శాఖ, నెల్లూరు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, దేవస్థాన చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యులు వేలూరు శ్రీనివాసులు యాదవ్, దేవస్థానం అర్చకులు, సిబ్బంది, భక్తులు కార్యక్రమం నందు పాల్గొన్నారు.

## ఆ టీచర్లను మార్చకపోతే ఫెయిల్ అయిపోతాం

- తెలుగు, సోషల్ టీచర్ల తీరుపై రోడ్డు ఎక్కిన విద్యార్థులు
- కల్లూరు పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ జడ్పీ హైస్కూల్లో ఘటన
- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విద్యార్థులు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఆ టీచర్లను మార్చకపోతే పదవ తరగతి ఫెయిల్ అయిపోవడం జరుగుతుందని సంబంధిత విద్యార్థులు జిల్లా కలెక్టర్ ఆనంద్ వద్ద బోరుణ వినిపించారు తెలుగు, సోషల్ టీచర్లు తీరుపై కలెక్టర్ వరద వాపోయారు తాము కల్లూరు పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన పిల్లలమని జడ్పీ హైస్కూల్లో 8, 9, 10వ తరగతి చదువుతున్నామని అయితే రోజు వచ్చే తమ టీచర్లు (తెలుగు, సోషల్) టీచర్లు తమకు చదువు చెప్పడం లేదని వారు నేరుగా వచ్చి వారి వారి గదుల్లో నిద్రపోతున్నారని మేము ప్రశ్నిస్తే నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని వెల్లడించారు. హెడ్మాస్టర్‌కు ఫిర్యాదు చేసిన ఏమీ చేయలేని పరిస్థితిని తమకు చదువు చెప్పే టీచర్లు నియమించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**స్పందించిన కలెక్టర్.. :** కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఇచ్చిన ఫిర్యాదుపై కలెక్టర్ స్పందించారు. తక్షణమే విచారించి సంబంధిత టీచర్లపై చర్యలు తీసుకోవాలని డీఈఓని ఆదేశించారు.



78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కోసం మువ్వన్నెల రంగులతో ముస్తాబైన జిల్లా కలెక్టర్ కార్యాలయం

నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

## చెత్త నుంచి సంపద తయారీపై అవగాహన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పంచాయతీల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణపై ఎంపీడీవో దేవరకొండ ఈశ్వరమ్మ అవగాహన కల్పించారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండోరోజైన మంగళ వారం మండలంలోని గండిపాళెం గ్రామంలో గల చెత్త నుంచి సం పద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. గ్రామాల్లో ఇంటింటా సేకరించిన తడి, పొడి చెత్తను కేంద్రానికి తరలించాలన్నారు. కేంద్రంలో నిర్మించిన తొట్లలో వర్మీకంపోస్టు ఎరువు తయారీకి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శులు అమర్నాధరెడ్డి, కరీముల్లా, నాగూర్ బి.చంద్రశేఖర్, ఖాదర్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, వాటికి దూరంగా ఉండి భవిష్యత్తుకు బంగారుబాటలు వేసు కోవాలని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఏ.నరసింహులు అధ్యక్షతన నషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మాదకద్రవ్యాలు విక్రయించినా, సేవించినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఎవరైనా వాటిని విక్రయించినా, సేవించినా తమకు సమాచారం అందించాలన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ అన్వార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డీ.వెంకటసుబ్బయ్య, ఐక్యూ ఏసీ కేసీ విక్రమ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో కాత్యాయని వ్రతం



**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో దర్గామిట్టలో వెలిసిన ఉన్నశ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం నందు మంగళవారం శ్రావణమాస మహోత్సవంలో భాగంగా రెండవ మంగళవారం కాత్యాయని వ్రతం అత్యంత వైభవముగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం వ్యవస్థాపక కుటుంబ సభ్యులరత్నం జయరామ్, దేవస్థానం కార్య నిర్వహణఅధికారి జె.వెంకట సుబ్బయ్య భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ వాహనాలను నిబంధనల మేరకు నడపాలి



వాహనాల రికార్డులు పరిశీలిస్తున్న ఎంవీఐ రాములు



విద్యార్థులతో మాట్లాడుతున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పాఠశాలల వాహనాలను తుచతప్పకుండా నియమావళి మేరకు నడపాలని ఆత్మకూరు మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ పి.రాములు పేర్కొన్నారు. మంగళవారం ఆయన జిల్లా డీటీసీ ఆదేశాల మేరకు మండలంలోని పాఠశాలల, కళాశాలల వాహనాలను ఫిట్‌నెస్‌పై స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. ఆయన విద్యాసంస్థల వ్యాన్‌లు, బస్సులను నిశితంగా పరిశీలించారు. రికార్డులు పరిశీలించారు. వాహనా డ్రైవర్ల విధులను పరిశీలించారు. ఆయనే స్వయంగా వాహనాలను నడిపి కండిషన్ పరిశీలించారు.

### ముమ్మరంగా ఫిట్‌నెస్ పరిక్షలు : ఎంవీఐ పి.రాములు

విద్యార్థులనడిగి వాహనాల రవాణా, డ్రైవర్ల విధుల నిర్వహణ తదితర అంశాలను గురించి తెలుసుకున్నారు. ఈసందర్భంగా రాములు మాట్లాడుతూ.. వాహనాలను కండిషన్‌లో ఉంచాలని, అర్హులైన వారినిమాత్రమే డ్రైవర్లుగా నియమించుకోవాలని, రవాణా చట్టాలను సక్రమంగా పాటించాలని, ట్రాఫిక్ నియమావళిని అనుసరించాలని, డ్రైవర్లు మద్యం సేవించి కానీ, సెల్‌ఫోన్లు మాట్లాడుతూ.. కానీ వాహనాలను నడపరాదని, ప్రశాంతతతో వాహనాలను నడిపి సురక్షితంగా విద్యార్థులను గమ్యం చేర్చాలని ఎంవిఐ సూచించారు. ఫిట్‌నెస్‌లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు ఆగిన తరువాత జాగ్రత్తగా ఎక్కాలని, దిగాలని చెబుతూ తగిన అవగాహన కల్పించడంతోపాటు వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. వాహనాలను నిర్లక్ష్యంగా నడిపి పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమాడే డ్రైవర్లపై చర్యలు అత్యంత కఠినతరంగా ఉంటాయని రాములు హెచ్చరించారు.

# సర్పంచ్‌లు హక్కులు, విధులను సమానంగా భావించాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పంచాయతీల సర్పంచ్‌లు హక్కులు, విధులను సమానంగా భావించాలని, కార్యదర్శులు సంపూర్ణ సహకారమందించాలని ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం ఆదేశాలమేరకు ఆత్మకూరు మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం ఈవోపిఆర్‌డి టి.ఉషారాణి ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు 3రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మండలాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి గాంధీజీ, డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ప్రారంభించిన విషయం విధితమే. రెండవరోజైన మంగళవారం ఆయన పంచాయతీల్లో అనేక హక్కులు, విధులు పాలకవర్గాలకున్నాయని, బదలాయించబడ్డాయని, వాటిని చిత్తశుద్ధితో పాటించి అమలుచేస్తే గ్రామాల్లో మౌళికవసతులు సమకూరుతాయని, వ్యవస్థలు చక్కబడతాయని వేణుగోపాల్‌రెడ్డి, ఎండివో పి.ఐజాక్ ప్రవీణ్, ఇవోపిఆర్‌డి ఉషారాణి, పంచాయతీ కార్యదర్శులు పి.భాస్కర్, షేక్ షఫీ తదితరులు సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణనిచ్చారు. పారిశుధ్యం, ఘనవ్యర్ధాలనిర్వహణ గురించి అవగాహన కల్పించేలా అందరినీ మండలంలోని నల్లపురెడ్డిపల్లికి తీసుకెళ్ళి క్షేత్రపరిశీలన గావించారు. అక్కడ చెత్తసంపద కేంద్రాన్ని వారంతా పరిశీలించారు. చెత్తసేకరణ, పొడిచెత్త వేరుచేయడం, వర్మికంపోస్టు తయారి, మార్కెటింగ్ తదితర అంశాలను సర్పంచ్‌లకు, కార్యదర్శులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీల సర్పంచ్‌లు సోమాకుమారి, సూరం ప్రసాద్‌రెడ్డి, చెరుకూరు చినచెంచయ్య, బొలిగర్ల వెంకటేశ్వర్లు, రావిళ్ళ వెంకటేశ్వర్లు, పి.ఆదిలక్ష్మమ్మ, పి.రేవతి, పి.చంద్రశేఖర్, సోమవరపు



వెంకటరమణారెడ్డి, కె.దొరసానమ్మ, ఎం.నరశింహులు, మాలెపాటి సతీష్‌చౌదరి, రామిరెడ్డి ఉషారాణి, చెలికా రమాహరిబాబు, అన్ని పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వార్డెన్ మృతి

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలోని మర్రిపాడు మండలం కంపసముద్రం బాలుర వసతి గృహం వార్డెన్‌గా పనిచేస్తున్న ఎం.అంకయ్య (49) మంగళవారం విధులకు వెళుతూ మార్గమధ్యంలో గుండెపోటుతో మృతి చెందాడు. జిల్లాలోని చిట్టమూరు మండలం యాకసిరి పంచాయతీ గన్నెంగిల గలదిబ్బ గ్రామానికి చెందిన అంకయ్య మండల కేంద్రమైన మర్రిపాడులో నివాసం ఉంటూ కంప సముద్రం గ్రామంలో ఉన్నటువంటి హాస్టల్లో వార్డెన్‌గా పనిచేస్తున్నాడు. ఈ తరుణంలో ఉదయాన్నే విధులకు వెళుతూ మార్గమధ్యమైన పెగళ్లపాడు ఎస్సీ కాలనీ సమీపంలో గుండెపోటుతో మృతి చెందాడు. మర్రిపాడు మండలంలో దాదాపు 17 సంవత్సరాలుగా వివిధ హాస్టల్లో పనిచేశాడు. మండల పరిధిలోని చుంచులూరు మర్రిపాడు కంప సముద్రం వసతి గృహాలతో పాటు అనంత సాగరం మండలంలోని కామిరెడ్డిపాడు చిలకల మర్రి తదితర వసతి గృహాల్లో ఇన్‌చార్జ్‌గా పనిచేశాడు. విధి నిర్వహణలో తన సత్తా చాటుతూ



ఎటువంటి భిన్నభిప్రాయాలు లేకుండా పని చేయడంతో ఆయన పలుమార్లు ఉత్తమ వార్డెన్ అవార్డును కూడా కలెక్టర్ చేతుల మీదుగా పొంది ఉన్నాడు. అంతేకాకుండా ఉత్తమ వార్డెన్‌గా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులుగా పనిచేసిన ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా కూడా అవార్డు పొందడం గమనార్హం. అటువంటి ఉత్తమ వార్డెన్ మృతి అటు ఉద్యోగస్తుల్లోనూ ఇటు విద్యార్థుల తల్లిదండ్రులను దిగ్భ్రాంతికి గురి చేసింది. వార్డెన్ మృతి వినగానే వసతి గృహ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తోటి ఉద్యోగస్తులు వార్డెన్లు కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు.

## రెవిన్యూ సదస్సులను పటిష్టంగా నిర్వహించాలి : ఆర్డీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గ్రామాలవారీగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రెవిన్యూ సదస్సులను పటిష్టంగా నిర్వహించాలని, సమస్యలను పరిష్కరించాలని ఆత్మకూరు ఆర్డీవో కె.మధులత ఆదేశించారు. సదస్సుల నిర్వహణ విషయమై మంగళవారం ఆమె తమ కార్యాలయంలో డివిజన్‌లోని అందరు తహసిల్దార్లతో సమావేశం నిర్వహించారు. రెవిన్యూ సమస్యల పరిష్కారం లక్ష్యంగా నిర్వహించాల్సిన ఈ రెవిన్యూ సదస్సులను ప్రణాళికాబద్దంగా నిర్వహించాలని, అర్జీలకు చట్టబద్ధత ఉండాలన్నారు. గ్రామాలవారీగా సదస్సు ఏర్పాటుకు షెడ్యూల్ రూపొందించుకోవాలని ఆర్డీవో పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆత్మకూరు, ఉదయగిరి, సీతారామపురం, మర్రిపాడు, ఏఎస్‌పేట, అనంతసాగరం, చేజర్ల, కలువాయి, సంగం మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

## ఆత్మకూరు ఎంపీడీఓగా ఐజాక్ ప్రవీణ్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ఎంపీడీఓగా పి.ఐజాక్ ప్రవీణ్ బాధ్యతలు స్వీకరించారు. ఐజాక్ ప్రవీణ్ గతంలో ఆత్మకూరులో ఎండీఓగా పనిచేస్తూ ఎన్నికల సందర్భంగా చిత్తూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఎన్నికలనంతరం ఎండీఓలను వారి స్వంత జిల్లాలకు పంచే ప్రక్రియలో భాగంగా ఐజాక్ ప్రవీణ్‌ను మళ్ళీ ఆత్మకూరుకే నియమించారు. దాంతో ఆయన ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల సందర్భంగా చిత్తూరు జిల్లా నుండి ఆత్మకూరుకు నియమితులైసన బి.బాలాజీనాయక్ స్వంత జిల్లాకు బదిలీ అయ్యారు.

## పాఠశాలలో గడ్డినివారణ మందు పిచికారి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణ బైపాస్ రోడ్డులోని అంధ్రప్రదేశ్ బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో ఈపాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన ఉదయగిరి బాలకృష్ణ గడ్డి నివారణ మందును పిచికారి చేయించారు. పాఠశాల ఆవరణలో విపరీతంగా గడ్డి, పిచ్చిమొక్కలు పెరిగి ఉన్నందున విషపురుగుల బెడద అధికంగా ఉంటుందని విద్యార్థినీలు ఆందోళన చెందుతుంటారు. దాంతో నూతనంగా చైర్మన్‌గా ఎన్నికైన బాలకృష్ణ స్వంత నిధులతో గడ్డి నివారణ మందును పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి పాల్గొన్నారు. వారు మట్లాడుతూ.. పాఠశాలలో ఏదేని సమస్యలున్నా, అవసరాలున్నా స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని విద్యార్థినీలకు హామీఇచ్చారు. కార్యక్రమంలో పులిగుర్ల వెంకట సుబ్బయ్య, ఆకుల నాగరాజు, ముక్కు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## వీఎస్‌యూలో రీసెర్చ్ కోర్సులకు దరఖాస్తులు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమసింహపురి యూనివర్సిటీలో యూజీ 4వ సంవత్సరం ఆనర్స్ విత్ రిసెర్చ్ కోర్సుల కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ (బీఏ తెలుగు, బీఏ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బీఎస్సీ, స్టాటిస్టిక్స్) కోర్సులకు సంబంధించినది. 2024-25 విద్యా సంవత్సరానికి ఈ కోర్సుల్లో చేరదలచిన విద్యార్థులు 2024 ఆగస్టు 13 నుండి అప్లికేషన్ దాఖలు చేసుకోవచ్చు. అప్లికేషన్, ఇతర వివరాలకు www.vsu.ac.in వెబ్‌సైట్‌ను సందర్శించగలరు. దరఖాస్తుకు చివరి తేదీ 2024 ఆగస్టు 22. ఈ కోర్సులలో చేరు అర్హత కల విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ వర్తిస్తుందని వీఎస్‌యూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఎం.హనుమా రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్‌బీ సాయినాథ్ ప్రకటనలో తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ప్రజలకు మంచి చేసే విషయంలో పార్టీలు అడ్డు కాదు
- సీఎం, డిప్యూటీ సీఎం, ఎంపీ సహకారంతో అభివృద్ధి చేస్తాం
- విడవలూరు సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీలకతీతంగా పని చేస్తానని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. మంగళవారం విడవలూరు మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గత అయిదేళ్లుగా గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఎక్కడా చిన్న రోడ్డు వేసిన దాఖలాలు లేవని తెలిపారు. ఓ వైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే దశలవారీగా అభివృద్ధి చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి కోవూరు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్లు, తాగునీరు లాంటి మౌలిక సదుపాయాలపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసి వివరించామన్నారు. వారు సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఎమ్మెల్యే స్థాయిలో తన వల్ల గ్రామానికి ఏదైనా మేలు జరుగుతుందనుకుంటే పార్టీలకతీతంగా తనను కలవొచ్చని ప్రజాప్రతినిధులకు సూచించారు. అందరి లక్ష్యం ప్రజా సమస్యల పరిష్కారమే కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మల లక్ష్మయ్య, ఇన్‌చార్జ్ ఎంపీపీ సౌందర్య, టిడిపి సీనియర్ నాయకులు చెముకుల కృష్ణ చైతన్య, చెముకుల శ్రీనివాసులు, ఓగు నాగేశ్వర రావు, సమాధి శీనయ్య, బెజవాడ వంశీ రెడ్డి, చలంచర్ల కామేశ్వరమ్మ, రామిరెడ్డి విజయభాను రెడ్డి, ఆవుల వాసు, రవి, జనసేన నాయకులు గుడి హరి కుమార్ రెడ్డి, బిజెపి నాయకులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలు చూపు కావలి వైపు : ఎమ్మెల్యే కావ్య




- 100 అడుగుల ఎత్తులో రెపరెపలాడనున్న మువ్వన్నెల జెండా
- కావలి పట్టణానికి ఒక గుర్తింపు కోసం ఎమ్మెల్యే కావ్య కృషి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక ఏఎం బేకరీ, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం దగ్గర జాతీయ భావం పెంపొందేలా జాతీయ జెండాతోపాటు మహనీయుల ఫోటో గ్యాలరీ, 100 అడుగుల ఎత్తులో కావలి పట్టణంలో నెలకొల్పబోతున్న జాతీయ జెండా వైపు రాష్ట్ర ప్రజలతోపాటు కావలి నియోజకవర్గ ప్రజలతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. కావలి పట్టణంలో 100 అడుగుల ఎత్తులో జాతీయ జెండా స్థూపాన్ని కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి నెలకొల్పుతున్నారు. ఆగష్టు 15వ తేదిన ఈ జెండాను ఆవిష్కరించునున్నారు. ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పర్యవేక్షణలో, సొంత నిధులతో పనులు జరుగుతున్నాయి. ఎక్కడ నలుగురు వ్యక్తులు గుమికూడిన ఎక్కడ మాట్లాడినా ఇప్పుడు అదే చర్చగా మారింది. కావలి పట్టణానికి ఒక గుర్తింపు తీసుకురావడానికి, విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరిలో జాతీయ భావం పెంపొందేలా ఈ స్థూపాన్ని నిర్మిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఈ ప్రదేశాన్ని సందర్శించేలా ఐ లవ్ కావలి అంటూ సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేశారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, జాతిపిత మహాత్మా గాంధీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లాకు చెందిన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, గాన గంధర్వుడు ఎస్పి బాల సుబ్రహ్మణ్యం, జాతీయగీతం రచయిత రవీంద్ర నాథ్ ఠాగూర్, మా తెలుగుతల్లి గేయ రచయిత శంకరంబాడి సుందరాచారి, వందేమాతరం గీతం రచయిత బకిమ్ చంద్ర చటర్జీ, మిస్సైల్ మ్యాన్, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాతీయ జెండా రూప కర్త పింగళి వెంకయ్య, మొదటి తెలుగు ప్రధాని పీవి నరసింహారావు, భారతీయ సామాజిక కార్యకర్త మహాత్మా జ్యోతి రావు పూలే, ప్రముఖ సంఘ సేవకురాలు మథర్ థెరిస్సా, ఆంధ్ర రాష్ట్రం కోసం కృషి చేసి అశువులు బాసిన పొట్టి శ్రీరాములు, భారత దేశ నాల్గవ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, మాజీ రాష్ట్రపతి నీలం సంజీవ రెడ్డి ఫొటోలతోపాటు, కావలి అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడిన 1955 నుండి నేటి వరకు పనిచేసిన ఎమ్మెల్యేలు బత్తిన రామకృష్ణారెడ్డి, ఎల్లంపల్లి పెంచలయ్య, జి.సుబ్బులు నాయుడు, గొట్టిపాటి కొండపనాయుడు, కలికి యానాది రెడ్డి, పాతళ్లపల్లి వెంగలరావు, వంటేరు వేణుగోపాల్ రెడ్డి, మాగుంట పార్వతమ్మ, బీద మస్తాన్ రావు, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఫోటోలను, కావలి ప్రముఖులైన ప్రముఖ విద్యావేత్త డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి, కావలి ప్రాంతానికి చెందిన ప్రముఖ సినీ నటులు రాజనాల కాళేశ్వర రావు, తదితర ఫొటోలతో గ్యాలరీ ఏర్పాటు చేశారు. జాతీయ జెండా ఏర్పాటు చేసే ప్రదేశంలో మంత్రి నారా లోకేష్ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అమృత్ పథకం పైలాన్ స్థాపించగా, వైసీపీ ప్రభుత్వ హయాంలో దానిని రాత్రికి రాత్రి ధ్వంసం చేయడం జరిగింది. కూల్చిన చోటనే నిర్మించాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఈ జాతీయ జెండా స్థూపాన్ని నిర్మించాడానికి పూనుకున్నారు. వాటర్ ఫాల్, కలర్ ఫుల్ లైటింగ్, సిట్టింగ్ పాయింట్ లతో కావలికి ఒక ఐకానిక్ స్థలంగా నిలవబోతుండటంతో కావలి పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి : బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రాజేశ్వరి




**నెల్లూరు (సిటీ), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని సంతపేట మోడల్ ఆదర్శ ప్రభుత్వ పాఠశాల నందు మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, సంతపేట మండల అధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో మోడల్ హై స్కూల్ నందు ఆజాదిక అమృత్ మహెూత్సవం వేడుకల్లో భాగంగా హర్ ఘర్ తిరంగా యాత్రను 500 మంది విద్యార్థులతో స్కూలు ప్రాంగణం నుండి సంతపేట ములుముడి బస్టాండు మరియు గుప్తా పార్కు నారాయణ రావు పేట పరిసరాల్లో యాత్రను దేశభక్తి పరవశంతో ప్రతి ఇంటి పై జెండా ప్రతి పౌరుడు చేతిలో జెండాతో వందేమాతరం భారత్ మాతాకీ జై అనే నినాదాలతో కొనసాగింది. సుశిక్షితులైన ఉపాధ్యాయులు క్రమశిక్షణ కలిగిన విద్యార్థులు, బిజెపి కార్యకర్తలు హర్ ఘర్ తిరంగా యాత్రను జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కరణం సుభాషిని, మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంటా విజయ శ్రీ, మండల అధ్యక్షుడు చెంచులు రెడ్డి, చిన్న బజార్ పూర్వపు మండల అధ్యక్షులు మారేం కృష్ణ. బీజేవైఎం పూర్వపు ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా బిజెపి నాయకులు ఇరిగేంద్ర, బిజెపి నాయకురాలు సిహెచ్‌వి పద్మావతి, సుజాత బిజెపి నాయకురాలు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో అవయవదాన దినోత్సవం




**కావలి, మేజర్‌న్యూస్ :** ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా కావలి రూరల్ మండలంలో ఓట్టూరు ఏపీ మోడల్ స్కూల్ నందు కావలి రోటరీ క్లబ్, రెడ్ క్రాస్‌ల ఆధ్వర్యంలో అవయవదానంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 400 మంది విద్యార్థులకు రెడ్ క్రాస్ రక్తకేంద్రం వారి సహకారంతో ఉచిత రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు, అగర్వాల్ ఐ క్లినిక్ వారి సహకారంటో కంటిచూపు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యన్ ఇందిరా అనిల్ కుమారి, ఎన్‌సీసీ అధికారి సిహెచ్ జయరాం, రోటరీ క్లబ్ ఆఫ్ కావలి అధ్యక్షులు ఎస్.స్వర్ణలత, కార్యదర్శి మొగల్ సలీం బేగ్, సభ్యులు డాక్టర్ కె.మాధవరెడ్డి, చెన్నంశెట్టి దినేష్, రెడ్ క్రాస్ సిబ్బంది పద్మావతి, శేషమ్మ, వెంకటేశ్వరరెడ్డి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓరియంటేషన్ కార్యక్రమంపై అవగాహన తప్పనిసరి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం దూర విద్యా విధానం నకు సంబంధించిన మండలస్థాయి ఓరియంటేషన్ ప్రోగ్రాం పై అవగాహన తప్పనిసగా ఉండాల్సిన అవసరం ఉందని సమన్వయకర్త నాగేంద్ర అన్నారు. మంగళవారం అవగాహన కార్యక్రమం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి మధుసూదన్, ఎంపీడీవో ప్రత్యూష, ఉపాధ్యాయులు హాజరయ్యారు అదేవిధంగా. గ్రామ పంచాయతీల కార్యదర్శిలు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారులు విచ్చేయడంతో సమన్వయకర్త అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కరపత్రాలు, పోస్టర్లు పంపిణీ చేశారు. అడ్మిషన్ల కొరకు జడ్పీ హైస్కూల్లో హెడ్మాస్టర్లను సంప్రదించాలని సమన్వయకర్త సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీఎస్‌యూలో ఆన్‌లైన్ కోర్సులు..



**వెంకటాచలం (విద్య), మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఆన్‌లైన్ కోర్సులను ప్రారంభించడానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా, టీం లిస్ట్ ప్రతినిధులు వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎస్.విజయభాస్కర రావు కలుసుకుని, వివిధ విభాగాల హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ (హెచ్‌ఓడీలు)తో కలిసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఇందులో ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ తెలుగు, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, ఎం.కామ్, ఎంఏ పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ కోర్సులను ఓపెన్ డిస్టెన్స్ లెర్నింగ్, ఆన్‌లైన్ లెర్నింగ్ ద్వారా అందించడానికి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. తదనంతరం, టీం లీవ్స్ ఎడిట్ ప్రతినిధి వివేక్ వైస్ ఛాన్సలర్‌ని కలిసి, ఆన్‌లైన్ కోర్సులను ప్రారంభించడానికి కావలసిన టెక్నికల్ సపోర్ట్ అందిస్తామని హామీ ఇచ్చారు.

# నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయవిక్రయాలపై కఠిన చర్యలు

▶ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన నిషేధిత కాలుష్య కారక ప్రమాణాలను నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో కఠినంగా అమలు చేస్తున్నామని, అందులో భాగంగా కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ ఆదేశాల మేరకు నగర వ్యాప్తంగా ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయవిక్రయాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య తెలియజేశారు. డాక్టర్ ఆధ్వర్యంలో నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై స్థానిక స్టోన్ హౌస్ పేట, పప్పుల వీధి, రేబాల వారి వీధి ప్రాంతాల్లోని పలు దుకాణాల్లో మంగళవారం తనిఖీలు నిర్వహించి ట్రేడ్ లైసెన్సులను పరిశీలించారు. వివిధ దుకాణాల నుంచి 200 వందల కేజీల నిషేధిత ప్లాస్టిక్‌ను స్వాదీనం చేసుకుని దుకాణాల నిర్వాహకులను హెచ్చరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై దాడులు నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ విక్రయాలపై సమీప సచివాలయం లేదా కార్పొరేషన్‌లో సమాచారం అందించాలని కోరారు. కాలుష్యంకు కారకమైన ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలంతా అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతిఒక్క వినియోగదారుడూ బాధ్యతగా వ్యవహరిస్తూ, వస్తువులను తెచ్చుకునేందుకు తమ వెంట జౌళి, నార, గుడ్డ సంచులను మాత్రమే ఉంచుకోవాలని డాక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్లు, ఇన్స్పెక్టర్లు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

### కుల మత ఆర్థిక అసమానతలను..

# రూపుమాపగల శక్తి విద్యకు ఉంది

జనసేన నాయకులు గునుకుల కిషోర్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జనసేన పార్టీ తరపున నెల్లూరు సిటీ ప్రభుత్వ మోడల్ హై స్కూల్, కాలేజీ నందు సీనియర్, జూనియర్, సబ్ జూనియర్స్ విభాగాలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను అభ్యసించి పిల్లలు ఉన్నత స్థాయిలకు వెళ్లాలి ఉచితంగా విద్యను అందిస్తున్న మోడల్ హై స్కూల్ నెల్లూరుకే తలమానికం ఇక్కడ చదివిన విద్యార్థులు ఎందరో ఉన్నత స్థాయిలలో తమ ప్రతిభ చాటారు. నేను కూడా ఇక్కడే చదువుకున్నాను ఉచిత విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు ప్రోత్సహిస్తున్న నాయకులందరికీ పేరుపేరునా అభినందనలు ఎందరో మహనీయులత్యాగ ఫలం మన స్వాతంత్ర్యం. స్వాతంత్ర దినోత్సవంను ఒక వేడుకలా నిర్వహించాలని జనసేన అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలతో వ్యాసరచన పోటీలు వంటివి నిర్వహించి విజేతలకు ఆగస్టు 15 బహుమతులు అందజేస్తామని తెలిపారు. పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం ఎంతో అవసరమని, స్కూలు గ్రౌండ్ విషయంలో చొరవ చూపినందుకు అభినందనలు తెలిపారు. కానీ పిల్లల్ని తమ సొంత పిల్లల వలే బాధ్యత తీసుకొని ఈ రోజున మీరే చదివే చదువుతో రేపటి సమాజాన్ని మార్చగలం మీరందరూ బాగా చదువుకొని మంచి ఉద్యోగాలతో ఉన్నత స్థాయిలతో తిరిగి పాఠశాలకు రావాలని నిరంతరం పిల్లకు గుర్తు చేస్తూ చదివిస్తున్నందుకు ఉపాధ్యాయులకే అభినందనలు తెలిపారు. ఇక్కడ చదువుకొని ఉన్నత మార్కులు సంపాదించిన విద్యార్థులు మరెక్కడో ప్రతిభా పురస్కారాలు సంతోషంగా ఉన్నప్పటికీ స్కూల్లో పురస్కారాలను అందజేయడం సంతోషమని భావిస్తున్న ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులకు అభీష్టాన్ని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి జాతీయ మీడియా ప్రతినిధి కాంక్రీట్ మేనేజ్మెంట్ హెడ్ జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ దృష్టికి తీసుకువెళ్లి వాటి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.

# సంకల్పాన్ని ముందుకు నడిపించే వారే గురువులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గీతా సారాన్ని లోకానికి చాటుతూ ఇంటింటా భగవద్గీత కార్యక్రమాన్ని నడిపిస్తున్న నజీర్‌కి అభినందనలు 18 ఆగస్టు 2024 ఆదివారం ఉదయం పది గంటలకి టౌన్ హాల్లో గీతా విశిష్టతను తెలియజేస్తూ జరుగు కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా జనసేన నాయకులు గునుకుల కిషోర్‌ని వారి స్వగృహంలో ఓం ఓం స్మరణ గ్రూపు సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాను ముస్లిం అయినా అనేక విమర్శలను ఎదుర్కొంటూ భగవద్గీత సారాంశాన్ని తాను తెలుసుకున్నానని, అందరికీ ఈ సారాన్ని తెలిపేందుకు బాధ్యతగా ప్రతి ఇంటికి భగవద్గీత అనే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తూ దాదాపు 2000 మందితో గీతా జయంతి నిర్వహించడమే కాక విద్యాబోధనతోపాటు భగవద్గీత అధ్యయనం అవసరం అంటూ పవిత్ర కార్యాన్ని శ్రీకారం చుట్టిన నజీర్ అభినందనీయులు ఎంతో మంది తమ పిల్లలకు భగవద్గీత సారాంశాన్ని తెలియ చెప్పాలనుకున్నా వారి వారి బిజీ లైఫ్‌తో నా కార్యాన్ని ముందుకు తీసుకెళ్ల లేకపోతున్నారు. ఆ కార్యాన్ని తన భుజాలపై వేసుకొని ముందుకు సాగుతున్న నజీర్‌తో నడుస్తున్న జయలక్ష్మి వారి శిష్య బృందానికి శుభాకాంక్షలు జయలక్ష్మి భర్త కీర్తిశేషులు భాస్కర్ రెడ్డి ఓంకార ధ్వని వైబ్రేషన్ అనేక రకమైన రుగ్మతలు దూరమవు తాయని, ప్రాణాయామం యోగా వంటివి ఆరోగ్యానికి మంచివని ఎంతో మంది అనారోగ్యాలను ఎటువంటి వైద్యం లేకుండా వీటితో నయం చేసిన గొప్ప వ్యక్తి మంచి కోరుకునే ఇటువంటి గొప్ప వ్యక్తుల సహకారంతో పవిత్ర కార్యం నిర్విరామంగా ముందుకు సాగాలని కోరుకుంటున్నానన్నారు.

# పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టాలి

▶ మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ : ఎంఈఓ



**రాపూరు, మేజర్‌న్యూస్ :** పిల్లలకు పెట్టె భోనసం మెనూ ప్రకారం నాణ్యంగా ఉండాలి మండల విద్యా శాఖ అధికారి గుండవోలు శ్రీనివాసులు అన్నారు. రాపూరు పంచాయతీ పరిధిలోని మలమ్మగుంట పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకమును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నాణ్యతతో కూడిన భోజనం6 అందిస్తున్నారని ఇదే విధంగా పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని శుభ్రతతో ప్రతిరోజు అందించాలని మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులకు సూచించారు పాఠశాలను ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సుందరంగా అలంకరించి ఘనంగా వేడుకలు నిర్వహించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల్లో పిల్లల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దొరసానమ్మ, ఉపాధ్యాయులు శ్రీనివాసులు మధ్యాహ్న భోజన సిబ్బంది ఆయా పాల్గొన్నారు.

# 16 నుంచి రెవెన్యూ సదస్సులు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఈనెల 16 నుంచి వచ్చే నెల 26వ తేదీ వరకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దారు ఎం.సుభద్ర మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదస్సుల్లో భూ అక్రమణలు, నిషేదిత, రీ సర్వేకు సంబంధించి భూ సమస్యలు, సర్వేనెంబర్లలో మార్పులు, వారసత్వ పేర్ల నమోదు. సరిహద్దు సమస్యలు, భూ విస్తీర్ణంలో తేడాలు, ఇతర రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించడం జరుగుతుందన్నారు. 16న కుర్రపల్లి, 17న శకునాలపల్లి, 20న పుల్లాయపల్లి, 21న కోటాయపల్లి, 22న పప్పులవారిపల్లి, 23న ఆర్లపడియ, 24న కృష్ణంపల్లి, 27న గన్నేపల్లి, 28న నేలటూరు, 29న గండిపాళెం, 30న చౌడేపల్లి, 31న తిరుమలాపురం, వచ్చేనెల 3న గుడినరవ, 4. సున్నంవారిచింతల, 5న అప్పసముద్రం, 6న బండగానిపల్లి, 10న జీ.చెరువుపల్లి, 11న చెర్లోపల్లి, 12న అయ్యవారిపల్లి, 17న దేకూరుపల్లి, 18న కొండాయపాళెం, 19న మాసాయిపేట, 20న గానుగపెంటపల్లి, 21న గంగిరెడ్డిపల్లి, 24న వెంకట్రావుపల్లి, 25న సర్వరాబాదు, 26న ఉదయగిరి గ్రామాల్లో ఈ సదస్సులు జరుగుతాయని, ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# శుద్ధి జల కేంద్రంలో అధునాతన సౌకర్యాలు

☐ సేవా కార్యక్రమాల్లో కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం



త్రాగునీరు పట్టు కుంటున్న గ్రామస్తులు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా సీఎస్ఆర్ నిధులతో అదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ సామాజిక సేవా కార్యక్రమాలను వేగవంతం చేసింది. మంగళవారం మండల కేంద్రంలోని నిర్వాసిత గ్రామం సింహాద్రి నగర్ శుద్ధిజల కేంద్రంలో అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈ నేపథ్యంలో గ్రామస్తులు త్రాగునీరు కోసం లేకుండా సులభంగా సులభతరంగా శుద్ధిజలాలు తీసుకువెళ్లేందుకు ఆరు కొళాయిలను పెంపుదల చేసింది. అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగినాయని సిఎస్ఆర్ బృందం తెలిపింది. ఈ కార్యక్రమం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## జనసైనికుడుని పరామర్శించిన తీగల

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఏరూరు వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న జనసైనికుడు పెరిచెర్ల గోపిని ఉమ్మడి నెల్లూరుజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు పరామర్శించారు. చిల్లకూరు మండలం ఏరూరు గ్రామానికి చెందిన గోపి సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో నెల్లూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు మంగళవారం ఆసుపత్రిలో గోపిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటుగా పార్టీ అండగా ఉంటుందని తెలియచేయడం జరిగింది. పిటిసి మోహన్, నాగార్జున, అక్బర్ కుమార్, సాయి కిరణ్, సురేష్ తదితరులు ఉన్నారు.



## పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హర్ ఘర్ తిరంగా




**పుత్తూరు, మేజర్‌న్యూస్:** 77వ స్వాతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సిసి విభాగం ఆధ్వర్యంలో ఆగస్టు 13న హర్ ఘర్ తిరంగా కార్యక్రమం వైభవంగా జరిగింది. స్వాతంత్ర్య ఫలితాలను సద్వినియోగం చేసుకోవాలంటే విద్యార్థులందరూ సరైన అవగాహన పరులుగా తయారు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కోటేశ్వరయ్య పిలుపునిచ్చారు. కళాశాల ఎన్సిసి సమన్వయాధికారి డాక్టర్ శ్రీనివాసులు నేతృత్వంలో విద్యార్థులు అధ్యాపకులు పుత్తూరు పురవీధులలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం రుచిగా ఉండాలి : ఉప విద్యాశాఖ అధికారి

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం రుచిగా రుచిగా ఉండాలని పుత్తూరు ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రాజు పేర్కొన్నారు. మంగళవారం విజయపురం మండలం శ్రీహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. తరగతి గదులను పరిశీలించి బోధన సమయంలో ఉపాధ్యాయులు బోధన సామాగ్రిని ఉపయోగించాలని విద్యార్థుల వర్క్ బుక్స్ నోటు పుస్తకాలు నందు తప్పులు సరిదిద్దాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు దినచర్య మరియు పాఠ్య ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు.



## రామచంద్రయ్య వర్ధంతిలో అన్నదానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** బిజెపి శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు గరికిపాటి రమేష్ తండ్రి గరికిపాటి రామచంద్రయ్య ఎనిమిదవ వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు బిజెపి రాష్ట్ర కార్య దర్శి కోలా ఆనంద్ బిజెపి శ్రేణులు అర్పిం చారు. అనంతరం పేదలకు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ బిజెపి శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు గరికిపాటి రమేష్ తండ్రి గరికిపాటి రామచంద్రయ్య అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన సంఘ సేవకులని, సత్యవ్రత భాస్కర అన్నదాన ట్రస్ట్ పేరిట అనేక వందల మందికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించే వారిని, ఆయన మరణానంతరం కూడా ఆయన ఆశయాలకు అనుగుణంగా వారి కుటుంబీకులు నేటికీ అనేక మందికి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సత్యవ్రత భాస్కర అన్న దాన ట్రస్ట్ నిర్వహిస్తున్నారని, గరికిపాటి రామచంద్రయ్య భౌతికంగా లేకపోయినా ఆయన సేవలు నేటికీ చిరస్మనియమన్నారు.

## ఆదర్శ పాఠశాలలో "హర్ ఘర్ తీరంగా"

**గుడిపల్లి, మేజర్‌న్యూస్ :** కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో గుడుపల్లి మండలంలోని ఆదర్శ పాఠశాల, కళా శాల నందు మంగళ వారం హర్ ఘర్ తీరంగా ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా కుప్పం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్, గుడుపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివా సులు, కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ అధినేత డా.ఎం.పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో కలిసి వీరు పాల్గొని దేశ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భువనేశ్వరి, పాఠశాల చైర్మన్ రామచంద్రుడు, కళ్యాణ్ ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, వైస్ ప్రిన్సిపాల్ మైఖేల్, ఉపాధ్యాయులు, పి ఈ టి సుధాకర్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# బంగ్లాదేశ్ మారణఖాండ ఆందోళన కలిగిస్తోంది

**- జనసేన ఉపాధ్యక్షులు**

**గూడూరు, మేజర్‌న్యూస్:** బంగ్లాదేశ్ లో కొద్ది రోజులుగా హిందువులతో పాటు ఇతర మైనారిటీలపై జరుగుతున్న ఘోర మారణఖాండ ఆందోళన కలిగిస్తోందని జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరుజిల్లా ఉపాధ్యక్షులు,లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తీగల చంద్రశేఖర్ రావు పేర్కొన్నారు. గూడూరు జనసేనపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బంగ్లాదేశ్ లో జరుగుతున్న హింసాత్మక దాడులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లోని హిందువులు, బౌద్ధులు, ఇతర మైనారిటీల పై, ముఖ్యంగా హిందూ మహిళలే లక్ష్యంగా జరుగుతున్న దోపిడీలు, హత్యలు, క్రూరమైన నేరాలను ఆపడానికి బంగ్లాదేశ్లో తాత్కాలికంగా ఏర్పడిన ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. బాధితుల ఆస్తులు, ప్రాణాలు, గౌరవాన్ని కాపాడేందుకు, అలాగే హిందూ మందిరాల పై జరుగుతున్న దాడులను కూడా ఆపేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ లోని హిందువులు, ఇతర మైనారిటీల భద్రత కోసం భారత ప్రభుత్వం వీలైనన్ని ప్రయత్నాలను చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ, చిల్లకూరు ప్రధాన కార్యదర్శులు కుందర్తి నాగార్జున, బట్టికాల వంశీ కృష్ణ, సోమిసెట్టి మనోజ్ కుమార్, ఉప్పు సాయి కిరణ్, హరి రెడ్డి, లీగల్ సెల్ సభ్యులు యంట్రపాటీ సుమన్, దినేష్ రెడ్డి, పొదర్తి వెంకటేష్, కదింపాటి సునీల్, కంట్లం చిన్న తదితరులు పాల్గొన్నారు.





## బీజేవైఎం ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** హర్ ఘర్ తీరంగాలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలి బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ కోరారు. మంగళవారం భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం గూడూరు ఆధ్వర్యంలో రెండో పట్నంలోని స్వర్ణాంధ్ర భారతి జూనియర్ కళాశాల నుండి కోర్టు సెంటర్ వద్ద వరకు తిరంగా ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి ఇంటి మీద జెండా ఎగురవేయాలని, ప్రతి ఒక్కరు దేశభక్తిని చాటుకోవాలని పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ తిరంగా ర్యాలీని నిర్వహించామని ఆయన అన్నారు. బీజేవైఎం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించినటువంటి స్వతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ వారు చేసినటువంటి దేశ సేవను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నగర అధ్యక్షులు శివశంకర్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు గాలి ప్రకాష్ నాయుడు, స్వర్ణాంధ్ర భారతి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ నిరంజన్ రెడ్డి, స్వర్ణాంధ్ర భారతి పాఠశాల కరస్పాండెంట్ నవకోటేశ్వరరావు ఉపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ప్రసాదం పంపిణీ



**రేణిగుంట, మేజర్ న్యూస్:** మంగళవారం రేణిగుంటలో గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఈ జాతరలో ఉదయం నుండి మహిళ భక్తులు అమ్మవారికి పొంగళ్లతో నైవేద్యం పెట్టి అమ్మవారికి చీర సారా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గంగమ్మ ఆలయ ఆవరణలో రేణిగుంట టిడిపి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఎంజిరెడ్డి టిడిపి నాయకులు మీసేవ తేజ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎం జి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏట లాగే ఈ ఏడాది కూడా గంగమ్మ తల్లి చల్లని దీవెనలు ప్రజలపై ఉండాలని అలాగే రాబోయే రోజుల్లో వర్షాలు కురిసి అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు.

## ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరాలి

**- మున్సిపల్ కమిషనర్ ఎం జనార్ధన్ రెడ్డి**

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** మన భారతదేశ 78వస్వా తంత్ర దినో త్సవ వేడుకలు నిర్వహించబోయే శుభ తరుణంలో మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపును అనుసరించి జిల్లా కలెక్టర్ వారి ఆదే శానుసారం ప్రతి ఇంట జాతీయ జెండా ఎగరవేయాలని మున్సిపల్ కమిషనర్ ఎం జనార్దన్ రెడ్డి కోరారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాల యం నుంచి మంగళవారం బజారు వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ కమిషనర్ ఎం జనార్దన్ రెడ్డి స్వాతంత్ర దినోత్సవ ప్రాధాన్యత వివరిస్తూ ప్రజలలో అవగాహన కల్పించారు. తెల్ల దొరల పాలనలో దోపిడీకి గురైన భారతదేశ పరిస్థితులను వివరిస్తూ స్వాతంత్రం కోసం అప్పటి మహానుభావులు చేసిన పోరాటం త్యాగాలను గురించి నేటి సమాజా నికి వివరిస్తూ ఈ ర్యాలీ అట్టహాసంగా సాగింది. నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ సారథ్యంలో జరిగిన ఈ ర్యాలీలో మున్సిపల్ శాఖ సిబ్బంది సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా జిల్లా అధికార ప్రతినిధి జన్మదిన వేడుకలు

**యాదమరి, మేజర్‌న్యూస్:** యాదమరిలో చిత్తూరు జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి వల్లేరు అమర్నాథ్ నాయుడు జన్మదిన సంద ర్భంగా భారీగా కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి రామారావు, ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుతో పాటు సన్నిహితంగా మెలిగి తెలుగు దేశం పార్టీనే పంచప్రాణాలుగా జీవించే వ్యక్తిగా అందరికీ పరిచయ స్తుడు అయినా వల్లేరు అమరనాథ నాయుడును మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మురార్జి యాదవ్, ప్రధాన కార్యదర్శి కోన పల్లి రబీ, ఉపాధ్యక్షులు సుభాష్ నాయుడు, మైనార్టీ నాయకులు మునీర్ బాషా, మహిళా అధ్యక్షురాలు చిత్రా నాయుడు, మహబూబ్ షరీఫ్, కొట్టాల మురుగేష్ యాదవ్, రవి మొదలియార్, తెలుగు యువత అధ్యక్షుడు గుణశేఖర్, బిసి నియోజకవర్గం అధ్యక్షుడు ధరణి ప్రకాష్, మాధవరం కిరణ్, కసిరాళ్ల సునీల్, మాదిరెడ్డిపల్లి విజయేంద్ర యాదవ్, గజేంద్ర యాదవ్, రమేష్ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.



# దోబీఘాట్‌లు లేక రజకుల ఇక్కట్లు



ఆత్మకూరు చెరువు వద్ద గతంలో నిర్మించిన దోబీఘాట్‌మోటర్ షెడ్ శిధిలమైన దృశ్యం



శిధిలమైన దోబీఘాట్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణానికి సంబంధించి దోభీఘాట్‌లు లేనందున రజకులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ సంవత్సరం తప్ప గత ఐదారేళ్ళుగా వర్షాలు కురవక చెరువులో నీరు లేక వాగులు, వంకలు కూడా ఎండిపోవడంతో వారి అవస్తలు వర్ణనాతీతంగా ఉంటుండేవి. దూరంగా ఉన్న బగ్గేరు ఎంతో ప్రయాసతో వెళ్ళితో అక్కడ మడుగుల్లో కొద్దిపాటి నీరుండడంతో పట్టణంలోని రజకులంతా వెళ్ళి అక్కడ ఉతకడం ఇబ్బందిగా ఉండేది. కొందరైతే ఇళ్ళలోనే ఇబ్బంది పడుతూ దుస్తులు ఉతుక్కుంటేవారు. ఈదపా పుష్కలంగా వర్షాలు కురిసినా చెరువులో దుస్తులు ఉతుక్కోవడం అసౌకర్యంగా, కొంత ఆందోళనకరంగా ఉంటుందని, దోభీఘాట్లు ఉంటే తమ అవస్తలు తొలుగుతాయని పదేపదే అధికారులు, నాయకుల వద్ద మొరపెట్టుకుం టున్నా ఫలితం లేకపోయిందంటున్నారు. 16సంవత్సరాల క్రితం చెరువువద్ద ఒక దోభీఘాట్ నిర్మించగా కొంతకాలానికి శిధిలమైందని, షెడ్, ఘాట్ ఫ్లాట్‌ఫారంలు శిధిమయ్యాయని, మోటర్ ఏమైందో తెలియదని, తాము దుస్తులు ఉతికి ఆరబెట్టేందుకు గతంలో ప్రభుత్వం కేటయించిన స్థలంలో ఆర్‌అండ్‌బి అతిధిగృహం నిర్మించారని రజకులు చెబుతున్నారు. తాము దోబీఘాట్‌లు నిర్మించాలని కోరినపుడు సొసైటీల ద్వారా నిర్మించాల్సి ఉందని, ఆప్రకారం అందరూ సంఘాలుగా ఏర్పడాలని చెబుతుండేవారని, అలా చేసినా దోబీఘాట్‌లు మంజూరు కాలేదని, దశాబ్ధకాలంగా తాము కోరుతూనే ఉన్నామన్నారు.

ఆత్మకూరు పట్టణం విస్తరించడం, మున్సిపాలిటీగా, రెవిన్యూ డివిజన్‌గా మారడంతో తాము ఎక్కడబడితే అక్కడ ఉతికే పరిస్థితి లేదంటున్నారు. తాము దుస్తులు ఉతికేందుకు చెరువు సమీపంలో రెండు దోబీఘాట్‌లు నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



సూర్య www.suryaa.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, కొండాపురం,దుత్తలూరు, వింజమూరు, సంగం, మనుబోలు, కడవలూరు, కోవూరు, రాపూరు, ఇందుకూరుపేట, తోటపల్లి గూడూరులలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811

## నేడే ఆత్మకూరుకు మంత్రి 'ఆనం' రాక



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి బుధవారం ఆత్మకూరుకు విచ్చేయనున్నారు. ఆత్మకూరు మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో రామ నారాయణరెడ్డి పాల్గొననున్నారు. ఇందుకోసం మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో ఎంపిడిఓ పి.ఐజాక్ ప్రవీణ్ ఏర్పాట్లు గావిస్తున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, మండలంలోని అన్నిశాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. మంత్రి హాజరవుతున్నందున స్తానిక ఆర్డీవో, డివిజన్‌స్థాయి అధికారులు కూడా హాజరుకానున్నారు.

## రెండో రోజు కొనసాగిన రికార్డుల పరిశీలన ప్రక్రియ



రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం సిబ్బంది రెండో రోజైన మంగళవారం కూడా ముత్తుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డుల పరిశీలన చేపట్టారు. ఈ నేపథ్యంలో పాలనాపరమైన రికార్డులు పరిశీలన చేసి సమగ్రమైన విషయాలు క్షేత్రస్థాయిలో తెలుసుకున్నారు. స్థానిక సర్పంచ్‌తోపాటు వార్డు సభ్యులు కూడా ఉన్నారు.

రికార్డుల పరిశీలన ప్రక్రియ మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. రెండు రోజుల్లో ప్రక్రియ పూర్తవుతుందని అధికారుల బృందం తెలిపింది.

### మొలగొలుకుల వరి సాగు చేస్తూ అందరికీ

# ఆదర్శంగా నిలుస్తున్న రైతు కొండారెడ్డి



పొలంలో గుమ్మడి పంటను సాగు చేస్తున్న రైతు కొండారెడ్డి

**జలదంకి, మేజర్‌న్యూస్ :** తాతలు తండ్రుల కాలం నుంచి సాగు చేస్తున్న 6 నెలల పంట మొలగోలుకుల వరిని సాగు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. జలదంకి గ్రామానికి చెందిన రామాల కొండారెడ్డి. ఇటీవల కాలంలో వర్షాభావం, వేసిన పంటలు పండుతాయో లేదో అని, స్వల్పకాలిక రకాల వైపు (4నెలలకే పంట చేతికొచ్చే వరి రకాలు) రైతులంతా మొగ్గు చూపుతుంటే ఈ రైతు మొలగోలుకులు సాగు చేయడమే కాక తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడిని తీస్తూ రైతులందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. సెప్టెంబర్ రెండవ వారంలో మొలగొలుకులు నారు పోయడం, ఆ తర్వాత నెలా పది రోజుల కల్లా పంట పొలంలో నాట్లు వేయడం, అతి తక్కువ మోతాదులో రసాయనిక ఎరువులు వినియోగించి పంటలు పండించడం ఈ రైతు ప్రత్యేకత. పురుగు మందులు అవసరమైతేనే పిచికారి చేస్తారు తప్ప, అందరి రైతుల వలె విచ్చలవిడిగా పురుగుమందులను వినియోగించకుండా పంటలు పండిస్తారు. వ్యవసాయ శాఖ ఏడిఏ రామిరెడ్డి శిష్యునిగా, గతంలో జలదంకి మండలంలో ఆదర్శ రైతుగా పనిచేశారు. ప్రభుత్వం నుంచి ఆదర్శ రైతుగా అవార్డును పొందారు. శత్రు పురుగులు మిత్ర పురుగులు, ఏ నెలలో ఏ పంట విత్తుకోవాలి వంటి విషయాలను అవపాసన పట్టడమే కాక, వరి పైరు కానీ ఇతర ఏ పంటలైనా కానీ మొక్కను చూడగానే ఏ ఏ పోషకాల లోపం ఉంది, ఏమి వాడాలి వంటి విషయాలను ఇప్పటికీ స్థానిక రైతులకు తెలియజేస్తుంటారు. పలువురు రైతులకు కూడా ఈయన వద్దకు వచ్చి సలహాలు సూచనలను తెలుసుకొని పాటించి పంటలు పండిస్తున్నారు. ఆదర్శ రైతుగా ఉన్న సమయంలో పలువురు శాస్త్రవేత్తలతో ఆయన పంట పొలాలకు వెళ్లడం దాదాపు ప్రతి పంట లోను సాగు మెలుకువలు తెలుసుకోవడం జరిగింది. ఈ క్రమంలోనే నెల్లూరు మొలగోలుకులు వరి వంగడాన్ని సాగు చేసి పలు కుటుంబాలకు ఆ ధాన్యాన్ని ఇస్తూ ప్రతి సంవత్సరం ఆయా కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంలో తన పాత్ర పోషిస్తున్నారు. షుగర్ లెస్ దాన్యం 30వేలు పుట్టి పలుకుతున్నా కూడా, తాను పండించిన ధాన్యాన్ని న్యాయమైన రేటుతో అందజేస్తున్నారు. మొలగొలుకుల బియ్యాన్ని అన్నంగా చేసుకొని తినటం వలన ఎక్కువ సమయం ఆకలి లేకుండా ఉండడంతో పాటు ఎంతో రుచిగా ఉంటుంది. షుగర్ పేషెంట్లు, కష్టం చేసుకునేవాళ్లు ఈ బియ్యం కోసం వెతుకులాడుతుంటారు. కారణం బియ్యంలో పోషకాలు ఉండడంతోపాటు ఎక్కువ సమయం ఆకలి వేయకపోవడమే. అయితే ఆరు నెలల కాలానికి పండే ఈ పంటను పండించాలంటే ఎంతో ఓపిక, శ్రద్ధ అవసరం. పండిన తర్వాత కూడా ఆ ధాన్యాన్ని సరైన తేమ వచ్చేవరకు ఆరబెట్టడం, గింజ నూక కాకుండా ఉండేలా తగిన జాగ్రత్తలతో ఆరబెట్టాల్సి ఉంటుంది. ఈ విషయంపై రైతు కొండారెడ్డిని అడగగా మొలవలుకులు రకాన్ని పండించి పలు కుటుంబాలకు అన్నం కొరకు అందించడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. రైతులంతా ఈ దిశగా పంటలు పండించి ప్రజలకు ఆహార భద్రత కల్పించడంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

### వేసవి పంటగా గుమ్మడి సాగు

వేసవి పంటగా తన పొలంలో గుమ్మడి పంటసాగు చేశారు. జలదంకి మండలంలో యెడగారు పంట కింద పత్తి పంట సాగు చేయడం ఆనవాయితీ. పత్తికి మార్కెట్ ఉండదనే ముందు ఆలోచనతో కొండారెడ్డి రెండు ఎకరాల పొలంలో గుమ్మడి పంటను సాగు చేశారు. ఈ పంట అయితే పెట్టుబడి తక్కువ అవుతుందని, కాలం కలిసి వస్తే మంచి దిగుబడి వస్తుందని చెన్నై మార్కెట్లో గుమ్మడి కాయలకు మంచి డిమాండ్ ఉంటుందని కొండారెడ్డి అన్నారు.

అంతేకాక దసరా పండుగకు గుమ్మడి కాయలకు మంచి డిమాండ్ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం గుమ్మడి పంట వేసి 45 రోజులు అయిందని, పూత దశలో ఉందని అన్నారు.